SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

వేంకటరాయ కవి.

లేపాక్షి కృష్ణనాటకము - జలక్రీడలు

చెన్నపురి, 1909.

Record no.12

Vēṅkaṭarāya kavi.

Lēpākṣi Kṛṣṇanāṭakamu -
Jalakrīḍalu

Cennapuri, 1909.

Record no.12

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

వేంకటరాయ కవి.

లేపాక్షి కృష్ణనాటకము - జలక్రీడలు / వేంకటరాయ కవి. - చెన్నపురి : బి.వి. రంగయ్య శెట్టి, 1909.

48 p. ;20cm

Record no.12

Vēṅkaṭarāya kavi.

Lēpākṣi Kṛṣṇanāṭakamu - Jalakrīḍalu / Vēṅkaṭarāya Kavi. - Cennapuri : Bi.Vi. Raṅgayya Śeṭṭi, 1909.

48 p. ;20cm

Record no.12

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

విశ్వేశ్వరకరుణాకటాక్షలబ్ధాంధ్రకవితాలంకృతుండును

వేంకటరమణార్య పుత్రుండునగు,

వేంకటరాయ కవివర్యునిచే రచియింపఁబడిన

లేపాక్షి కృష్ణనాటకము - జలక్రీడలు.



ఇయ్యది

గోవిందప్పనాయునివీధి ౫౩ నెంబరు గృహమునుండు


బి. వి. రంగయ్యశెట్టిగారి

శ్రీలక్ష్మినృసింహ విలాస ముద్రాయంత్రమున

ముద్రించి ప్రచురింపఁబడినది.

చెన్నపురి.

15 / 8 / 1909. దీని వెల అణాలు 2.



శ్రీ రస్తు.

శ్రీ రామజయం.

లేపాక్షి కృష్ణనాటకము - జలక్రీడలు.

శా॥ శ్రీలావణ్యముతోడ వేట్క వెలయన్ శ్రీలక్ష్మిచన్దోయిపై ।
మేలౌమత్తకరీంద్రకుంభములను న్మేలంబుతో నెప్పుడున్ ।
లీలంగప్పెడిభృంగపఙ్క్తులన నాలీఢంబుతోడన్విశే ।
షాలంకారముగుల్కుకృష్ణుని కటాక్షశ్రీలు నన్బ్రోచుతన్ ॥

గణపతి ప్రార్థన.

క॥ సరసిజసంభవులాదిగ । బరిపరివిధములనుగుల్క బ్రస్తుతినేయన్।
ఇరువందగోర్కెలొసగెడి।కరివదనునిపాదయుగముకడువర్ణింతున్॥

దరువు - నాటరాగము - త్రిపుటతాళము.

జయపార్వతీపుత్రజయపాండుతరగాత్ర । జయసత్యచారిత్రజయముని స్తోత్రా॥జయదేవగణమిత్రజయకృపాకరనేత్ర।జయభాసురపవిత్ర జయవినుతగాత్రా॥జ॥చండవిక్రమవేషఖండితాజలతోడ। పండితాదివిశేషపరమ మృదుభాషా॥జ॥దారుణాహవశూరఘోరదైత్యవిదార। వీరశౌర్యోదార విపులగంభీరా। శారదాబ్జపటీరసుమవర్ణసుశరీర।ధీరదురితనివార దివిజమందారా॥రవికోటిగమతేజవివిధరాజసమాజకవివినుతపదజలజశివనిజతనూజామునవంద్యసరోజభవమానసవిరాజ నవసులేపాక్షీశనతవిఘ్నరాజా॥

వాణీస్తుతి - దరువు - అటతాళము.

వాణీనన్బ్రోవవేగనసమ। వేణీవీణానురాగపాణికల్యాణిపురాణి॥ శ్రీలాఘనవరకాంచనచేలా। బాలేందుఫాలాచాలా। సుగుణాలవాలా॥వా॥౧ మాతనతహితనుగుణవ్రాతా।శీతాంశుజితచేతా। ప్రఖ్యాపురాత॥వా॥౨॥ శాంతాసరసిభవనిజకాంతా। లేపాక్షిపనుతస్వాంత।కుందాగ్రదంతా॥ వా॥

శివస్తుతి - దరువు - అటతాళము.

శంభోమహాదేవ। హరహర। శంభోమహాదేవ॥వ॥ శంభోమహాదేవసాంబశంకరహే।రంభాదిప్రమథకదంబావలంబిత॥ శం॥౧॥ శేషభూషమృదుభాషభక్తపరి।పోషదోషాసురశోషభీశశివ॥శం॥౨॥ శూలవిశాలత్రిశూలరుండజాల। బాలేందుధరభాసురసుందరరూప॥శం॥3॥ సురనరవరకిన్నరనుతలేపాక్షి।పురవాసనఖభాసురసుందరరూప॥శం॥ ర॥

వ॥ అనిమహేశునకువందనంబాచరించికృతికధీశ్వరుండయిన శ్రీహరి నివర్ణించువిధంబెట్లనిన॥

దరువు - ఆదితాళము.

దేవాదిదేవా।దివిజాధిపనుతమృదుభాషా।శ్రీవరధీరా।శ్రితమందారా। సేవకనివహాధారా।రణశూరా। గంభీరసుకుమారా॥దే॥౧॥ భూషవిశేషబుధజనపోష।దోషాపతిపరిపోష।మృదుభాషారిపుభీషా॥ దే॥ ౨॥ కరుణావేశదురితవినాశ। మురహరలేపాక్షీశగుణకోశాజగదీశా॥దే॥ 3॥

కవిస్తుతి.

సీ॥ వ్యాసులకతిభక్తివందనంబొనరించివాల్మీకమునిపాదవనజములను। భజియించివరదండిభవభూతికాళిదాసాదిసత్కవులకునర్థిమ్రొక్కి। అకలంకశుభలక్షణాన్వితులైయొప్పుతిక్కనాదికవీంద్రతిలకులకును ప్రణతుడైసుకవులప్రార్థవగానించిభాబరసస్ఫూర్తిఁవిగుల్కుబదనుసంగతులపై నొకదుర్రాక్షేపణల్ గావించుటకు నవులగణనగొనక। కృష్ణనాటకమనుమహాకృతియొనర్తు।ధరణిలేపాక్షిపతికంకితంబుగాను॥ వ॥అనియిష్టదేవతాప్రార్థనంబును సుకవిస్తుతియుగుకవినిరాకృతియునుంగావింతు నేయొనర్పంబూనిన కృష్ణనాటకంబునకుంగథాక్రమంబెట్లనినమహానియ్యగుణగరిష్ఠులగు శౌనకాదిమహామునులకునిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండిట్లనియె క॥వరశుభలక్షణములచే। మెరసినహరిజథలుప్రేమమీరన్వినను। స్థిరుడయినపరీక్షిన్నృప।వరునకుశుకవహానప్రీతివనరగిబల్కెన్॥ వ॥ నరేంద్రాయవధరింపుముశ్రీమన్నారాయణదేవుండంతరంగంబునభక్తులకుతత్వంబుపదేశింపుచుండనచ్చోటబ్రహ్మాదేవుండేతెంచినుస్తనిగ్రహంబుగావింప వలయునని ప్రార్థించెదనదియెట్లనిన॥క॥శ్రీకరవైకుంఠపురిన్ । సేవకముఖమానిగణముస్థిరతరభక్తి। సేవింపగభక్తులలో।శ్రీవరుడిట్లనియెలోకశితార్థముగాన్॥

దరువు - ఆదితాళము.

నారాయణయనిననానామచింతని । గౌరవమలరగగావించుడీ॥ రా॥ సారెసారెకుశృంగారములలరగపారమహిమలనుభావించుడీ॥ నా॥ పతిత

పావనయనిహితమతిహితులై యతిభక్తితోనుతలంచుడి॥ నా॥ ధరణిలేపాక్షిపురకరుణతోఁబ్రోచే శ్రీ। వరమురహరయనివర్ణించుడి॥ నా॥

ద్విపద-నాటరాగము.

వెక్కటననుమదినునచిభేదంబు। నొక్కటనొందకయిరవందుచున్న
యీషణత్రయములనెంచకవీత- దోషుడయినాల్గింటత్రోవబాయకను
పంచేంద్రియంబులబంధించిసూట్కి-- సంగలించకనరిషడ్వర్గములను- సమ
యించినస్త్తవ్యసనములనువిడచి-దమనుచేనష్టమదంబులనణచి- నవరసం
బులచెంతనడపకదెలసి-నవరసుస్థిరతదసావస్థలందు - బొందనొందకనుసం
పూర్ణభావంబు-నొందిసద్భక్తిచేనుజ్వలుండయిన- వానినేమరకనువర్తిం
చుచుందు-గానవాడనుశుభకలితుడయియుండు॥ వ॥ ఇవ్విధంబునభక్తులకుతత్వంబుపదేశించుచుసంతోషితశ్వాతుండయిశ్రీమన్నారాయణదేవుండునంతనొక్కనాడు॥ బ్రహ్మ శ్రీమన్నారాయణదేవునికడకు వచ్చుట.

క॥ శ్రీవెలయగనారాయణు। డీవిధమునభక్తులకు మహితత్వంబుఁ।
భావింపుచునుపదేశము। గావింపుచునుండ బ్రహ్మకడువడివచ్చెఁ॥

బ్రహ్మవచనము - దరువు - అటతాళము.

నారాయణగోవిందనమో,నారదవందితనమోనమో॥ ఘోరదురితపరిహారనమోచారుసుందరాకారనమో॥ దారుణదైత్య విదారనమోమారజనకసుకుమారనమో-భాసితలేపాక్షీశనమోభక్తపాలనావేశనమో॥

వ॥ అనిబ్రహ్మయంజలీబద్ధుండయిఅఖిలాండకోటిబ్రహ్మాండనాయకాఆదిమధ్యాంతరహితా వేదవేదాంతవేద్యాపురాణపురుషోత్తమానమోనమయనిపొగడుచుండ శ్రీమన్నారాయణదేవుండిట్లనియె॥

క॥ శుభములబొందెదునీవిటు। సభయుడవైనావుయేమి సరసిజభవనే।
సభయమునొసగెదవేడుము। త్రిభువనములయందుయేమిదెప్పరమయ్యెఁ॥

బ్రహ్మవచనము.

క॥ దేవాకంసాదులచే। భూవలయమునధికపాపపుంజంబయ్యెఁ। నీవిక
నాదుష్టాత్ములనేవిధముననైనద్రుంచియిలబ్రోవుహరీ॥ వ॥ వోమహానుభావాదేవర్షిగణంబులుమొదలగువారలు యాదుష్టాత్ములుజేయుబాధలకుతపోదానాదియజ్ఞకర్మంబులొనర్పజాలకఅర్తులైనిన్నుప్రార్థిస్తున్నారుయికనీవుయేరీతిఅవతరించవలెనోనట్లవతరించిదుష్టులసంహరించి శిష్టులపాలనజేయుముమహానుభావా నారాయణా॥ విష్ణుదేవుని వచనము.

మంచిదివినుమువిరించీ। కొంచెముదినములనునేనుకుంభినివెట్కఁ ।

మిన్నుగదేవకికినిసుద। యించియుమీకోర్కెదీర్తునిరువుగగనుడీ॥ వ॥యిందుకుసందేహములేదునీడెందంబునపరమానన్దంబునొందిమందిరంబునకుంజనుము కమలాసనా॥ వ॥ అనినబ్రహ్మదేవుండువందనంబాచరించిదేవతలంగాంచియోసురలారానారాయణదేవుండుదేవకీగర్భంబునకొంచపుదినంబులలోనుదయించిదుష్టులసంహరించి మీయిష్టంబు లొనగూర్తునని ఆజ్ఞయిచ్చినారుమీరింకమీమీ నివాసంబులకుంజనుడీ సురలారా అనిపల్కి బ్రహ్మతనలోకంబున కేగెనంతదేవకీయశోదలకు గర్భచిహ్నలొదవుటయునవమాసంబులునిండినపిమ్మటదేవకియందు శ్రీకృష్ణుడును యశోదయందుదుర్గియుంజనియించుటయు దేవకీవసుదేవులప్రార్థనంబు। శ్రీకృష్ణదేవునివసుదేవుండుయశోదపక్కయందుంచి యోగమాయను గొనివచ్చి దేవకిపక్కయందుంచుటయు ఆవలకంసుండెరింగి శిశుహింసగావింతుననిపూనుటయు దేవకిప్రార్థనంబునుకంసుడంతక్రోధంబుననాముద్దుపట్టినియంబరవీధికెగరవేయుటయు ఆబాలఅంతర్ధానంబునొందినంజూచి కంసుండు చింతించుట నావలవసుదేవదేవకులగారవించుటయు ననుకథాక్రిమంబెట్టిదనిన॥సీ॥వసుధపయిదేవకీవసుదేవులకుబెండ్లిగావించిరథముపైకెవిగుల్క।నునచియుసారథ్యమునుజేయుచుండినకంసుబేర్కొనుచునాకాశవాణి। యేరమీదెరుగవుయీచెలియష్టమగర్భంబుచేచేటుగల్గునీకు। ననిబల్కవినిచేతియడిదంబుఝళిపించిచెలియలిపైక్రోధచిత్తుడగుచు। వేఁయజననడ్డపడిబహువినయమునను। వినుతిజేయుచునీకాంతగనినసుతుల। దునుముయీసతిప్రాణంబుగొనకవినుము । యనుచువసుదేవుడాడిన యట్లసుతుల।దునుమహరియెనిమిదోగర్భముననునొదవె॥ ద్విప-శంకరాభరణరా.

శ్రీనరుడానందచిత్తుండనగుచు- దేవకుక్షిలోదేజరిల్లగను-నంతటరేపల్లె
యందుయావందు-నింతియశోదకునిరవందగర్భ- మునయోగమాయతా
ముదమొందెనంత-నసునందయొకరీతియయియొప్పగాను- తెలియయశోద
కుదేవకికొక్క-నెలనిండిరెండవనెలగల్లగాను-వళులుసన్నంబయ్యె వగగు
ల్కుచున్న-తళుకుచెక్కులకాంతిదనరదొంగ-మూడవమాసంబుముద
మొందుచున్న-చేడెలకంతంతచింతలుగల్గె- నడనాల్గునెలలయి నబ్జాక్షుల
కును-బటువులయినుచనుల్బలిసెనడుములును-కలువరేకులవలె కన్బొమ
లొప్పె-విలసిల్లెవారలు విశదంబుగాను- నలినాక్షిచన్మొనల్ నల్లనయ
య్యె-బలుమారునిట్టూర్పుప్రబ్లదొడంగె- నలసటలంతంత కథకమాటకు
ను-నెలతలులేపాక్షినిలయునిమదిని-దలచినుస్పురమనుచుడమకొన్నలయి

న-చెలులజేరగజేరి చెలియకిట్లనిరి॥ దేవకీదేవిదరువు - అటతాళము.

సైనలేనమ్మకోమ్మా-సఖియయెట్లానమ్మ-సయిసలేనే వోసఖియలా
ర-ఆయాసముచేకడుగాసియయ్యెడిని॥సై॥౧॥మనసుయేమొగానుయున్న
ది-మాటలాడలేను-తనువుపరవశంబునుదోచెనుయింకను-నవమాసములు
నెట్లుగడుతును॥సై॥౨॥నెర్పుమీరగానునాకడనిలిచి-యోర్పుమననుతోన
యేర్పరించినాయిష్టంబులుచన-గూర్చుచునుకడ-తేర్పరమ్మయికను॥సై॥
౩॥పరమపావనుండుశ్రీలేపాక్షి-పురవరనిలయుండు-కరుణజూచిననుగాని
యితరమా-తెరగులేదుయేతెరగుననయినను॥సై॥౪॥

చె లి య వ చ న ము.

వ॥ అమ్మాఅంతసయిసలేని పనియేమివచ్చియున్నదో చెప్పవమ్మా॥

దేవకీదేవివచనము - ద్విపద - సావేరి.

వినవెయోకొమ్మనానిధముదెలియగను-ననువందయొకనెలయైనమీద
టనురెండవనెలనడురీతిగాదోచు-చుండమూడవనెలచూపట్టగాను-వాక
రింతలుపెక్కునగలుచేబుట్టె జీకాకుగానాదుచిత్తంబుగలదె-నమ్మనాలుగు
నెలలైనఈవలను-యిమ్ముగాతెల్లనెరవందుచున్న-తెల్లనివస్త్రముతెల్లని
పాన్పు-తెల్లనిగంధంబుతెల్లనివిరులు-ముత్యాలకమ్మలుముత్యాలసరులు-
ముత్యాలబుగడలుముదముతోదాల్చి-పులుసువస్తువులనుభుజియింపగా
ను-పలుమారుయేమొకోభ్రమబుట్టెనమ్మా॥ చెలియవచనము.

వ॥ అవునమ్మానాలుగోనెలలో అయిదోనెలలో పైత్యంఅధికమైవుం
టున్నదిగనుకయిట్లా పులుసువస్తువులమీద తెల్లనివస్తువులమీదఅందరికిఅ
పేక్షవుంటేదేనమ్మా॥ దేవకీదేవివచనము.

దరువు - శంకరాభరణరాగము - అటతాళము.

యెంతఇయాసమేతల్లి-యెటుసైరింతునమ్మా-చెంతయెడబాయకనా-
చేకుబనునుండరమ్మ॥యెం॥చెక్కులుతెల్లనాయెను-పొక్కిలిదోచదాయె
ను-నిక్కముగానైదోనెల నిండియుండనలెనమ్మ॥ యెం॥

క॥ చెలియావినవేబల్కెడు నెలనైదునునిండెనమ్మనేటికిజూడగ।నిలి
చినసూర్పుండీనకను।నలసటలత్యధికమయ్యెనన్నమృగాక్షి॥

చె- వ॥ అవునంమఅందరికిఅట్లాఆయ్యెదమ్మ॥

దేవకీదేవివచనము - దరువు - అటతాళము.

ఆరునెలలాయెనమ్మ- సారెసారెకు- యేమేమొ-కోరికెలుబుట్టెనింక
తీరుచువారెవ్వరంమ॥

ద్విపద - కాంబోదిరాగము.

అలివేణివినవె నాకతిశయంబుగను - పలుమారుమంటిపైభ్రమబుట్టె
నమ్మ-నలనొప్పగానుప్పవస్తువుల్దినను- తలపుగలైనమ్మతరలాక్షులారనల్ల
చాయలనలునొందుచీర- నల్లనిరవికెయునయముతోదాల్ప- నల్లవాధరు
లారభాసురంబుగను-నుల్లంబులోవాంఛయుదయించెనమ్మ॥

దరువు - ఆదితాళము.

భాసురాలంగులారనేడు-భ్రమసీదవస్తువులెల్ల- జేసినావాంఛదీర్పరేచేడె
లారాయేడునెలలాయెనమ్మ యీడువారిసందరిని- జూడగనువాంఛయుం
తోగూడియున్నదంమానేడు॥

ద్విపద - భైరవిరాగము.

కలకంఠివినవేనిక్కముగనామదిని- బలువేట్కలనుమదిభ్రమసిత
యడల-తేరులుతిరునాళ్ళుదేవాలయములు-సూరులువనమునసొనరజూడ
గనుయట్టినివస్త్రముల్ యట్టినిపాన్పు - యట్టినిగంధంబులందెల్లవాంఛ-న
రులకెంపులచేతనమరియున్నట్టి- చెలువమాసొమ్ములచతురంతోడ- ధరి
యింపమధురమైదనరువస్తువులు-యిరవుగాభుజియింపయిచ్చబుట్టెడిని॥

దరువు - ఆదితాళము.

కొమ్మలారాయీకాంక్షలు - కొదవసేయకనువేగ- యిమ్ముగనుదీర్పరె
వ్రా-యింతులారా॥

యశోదవచనము - దరువు - ఆటతాళము.

నెలలుయెనిమిదాయేను- వలుదలౌపిరుదులుకులుతుగుబ్బలుయెంతో
బళువులాయెగదవమ్మ॥

ద్విపద - నీలాంబరిరాగము.

నలినాక్షివినవమ్మనాటికాటికీ - నలువందచన్మొనల్నల్లనైదోచె-త్రివళు
లున్నతెరంగుతెలియలేదయ్యెవివరమూనూగారువెలయగాడంగు- వెనక
కునొడుసినవిధముదోచుచును-చనుదోయికొండలచందంబుగాను-పిరుదు
లుకడుసొంపుపెంపుదీపింప- బరువడినిసుకదిబ్బలనుగ్గాడదొరకొనుచం
దంబుదోచెనుయింక-ధరియింపగానునాతరముగాదమ్మ॥

దరువు - ఆదితాళము.

కోమలాంగులారాకడువుకొంచెమాయెనమ్మనేడు-యేమిటానువాం
ఛలేదు-యింతులారా॥ దేవకీదేవివచనము-అదితాళము.

పడతితొమ్మిదోనెల-లేపాక్షిశౌరిబ్రోవవే- తొడలుతడబడసాగబడలి

కల్లో భారమాయె॥ యశోదవచనము- దరువు-ఆదితాళము.

మనసు కేమోదో చెప్పవోయమ్మా - మాటలాడజాలనే॥ మనమున వేసట కనుమెందజనక యుండదుయుండ లేవోయమ్మా॥ యే వేళజూచిన యేమోవి థముగా- భాగమనకుతోచు నేవోయమ్మా॥ మానినియీనవమాసములు నిండె- నేనెట్లుసైపుదునేవోయమ్మా॥ యెన్నటికైన నే నెరుగనట్టిగాసి-యెంతన్నిసైపుదునేవోయమ్మా॥ లేవగానుయెందు లేనియాయాసము-నావహిల్లెనుగద లేవోయమ్మనానోముఫలములున్న టులౌనుగానియీ- కానుకడతేర్ప లేవోయమ్మా॥నన్నే లేపాక్షి పురీశునిదయ - నేడెటులవన్ను దోగద లేవోయమ్మా॥ దేవకీదేవివచనము-ద్విపద-ముఖారిరాగము.

కమలాక్షి ఇంక యేకరణిసైపుదును ప్రమదంబుగామిన్ను పైబడినట్లు,మదికిదోచెను పెక్కుమాటలాడగను-హితవు లేదమ్మవోయిందీవరాక్షి- పెరుగునన్నంబును ప్రేమభుజించిగరువంపుచల్లనిగాలి చేనొప్పు- పండువన్నెలబైటపవళింపగానునిండు వేడుకలౌనునీరజనేత్రి తొడవులు భారమైతొడరుచున్న యదినడుగిడగనుకడు నాయాసమగును-కడుపులో చెయిబట్టికలచినట్లవును-తడయ లేనమ్మవోతరలాక్షులార-దనరగాపసివ వేదనగల్గురీతి।నొవరనుయక నట్లునోర్తునే చెలియ॥ చెలియవచనము.

వ॥ అవునమ్మాఅవునునవమాసంబులుపూర్తిఅయినదిగనుకయిప్పుడో అప్పుడో ప్రసవకాలంబుగనుక యిట్లావుండెదెనమ్మా॥

దేవకీదేవివచనము-దరువు-పున్నాగవరాళిరాగము-ఆదితాళము.

నడుముకళుక్కుమనెనమ్మ-ఆయాసామెంతో-బడలికగల్గుచున్నదమ్మా గడియగడియకుకళుకుకళుక్కని - కడుపులోననొడివేయుచునెంతో॥ న॥ మానినులెల్ల రారోయమ్మా- నేర్పరియామంత్రక-సానిని వేగబిలువరమ్మా మానకయింటగలమగవారిని-కడగానుబొమ్మన లేకడునడిగాను॥న॥కడుపు కొంచెముబట్టరమ్మ నేడేమోజూడకడ తేరుటెట్ల నేవోయమ్మ-తడవు సేయకనుపొడవునిమవుగలగుడుక ముందరలు నిడియానించరే॥ న॥ యీసారిజూడగవోయమ్మాలామదికిచెడ్డ - దోమోసముతోచుచున్నాదమ్మ - గాసియయ్యె నీకడువడిదిప్పగ - జేసినపీపమునజార లేయిరుగడ॥ న॥ మగవారినంటరాదోయమ్మ - యేమైనదృష్టిదిగదీసివేయ రేవోయమ్మ - దిగులగుచున్నది యికనేమందును మగనిమోముజూడగవలెబిలువరె ॥ న॥ పొసగగాలైనవి సరరారమ్మ లేపాక్షి హరికిం - పెసగ మీన గట్టరమ్మ వ్యసనమేల యీగున గున విడువరె నొసట వ్రాసిదై

టులయ్యెడుతల్లి॥న॥౬॥ శ్రీకృష్ణమూర్తిజననము.

దరువు - మధ్యమావతిరాగం - ఆది.

జననంబాయెను గోవిందుడు । జననంబాయె ను॥ జననంబాయె శ్రీవనరుహసంభవ। సనకసనందనసన్మునిగణములు । వినువీధినికడు నీ నుతులు సేయగ।ఘనకనకాంబరకలితుడైనహరి॥ జన॥౧॥ సురులు నువేడుకలరయక నునం। బలపీధిని సుస్థిరులై నిలచిరయ్యే। హర్షముతో పరిపరివిధము నుతు మర్త్య నుంగురియగ సరసిజనయనుడు॥ జ॥ ౨॥కిన్నర నారద కింపురుషాదులు । సన్నుగళయనాపద్మదళాక్షా। పన్నగతల్పకాపాహియు రారె। ప్రసన్నురత్నయని బాడుచునుండగ॥ జన॥ ౩॥ త్పుల్లకులై విలసిల్లెమదుష్టులు। యుల్లములందు నుతల్లడమందగ। గల్లగనుజనులు సంతోషంబును। పల్లవింప లేపాక్షిపురీశుడు।జన॥౪॥ ❋

ద్విపద - సావేరిరాగము.

శ్రీకరంబుగనుయామిశతరత్నయుంచు - లోకరక్షణకళాలోలమానసుడు-వైకుంఠపతిరమావరదుడవ్వేళ- ప్రాకటలక్షణాభరణభూషితుడునై- నాల్గుచేతులనలశిశురూపు- చేనున్నహరిగనిచేతులుమొగిచి - దేవకియునువసుదేవుడవ్వేళభావించినుజ్ఞానభరితులై వేట్క-- చేసిన్నుతించిరి చిత్రతరోక్తి- దేవదేవోత్తమదీనశరణ్యా - బ్రోవవేసత్కృపాంభోదిసర్వేశ- కారంబునమమ్ముకంసుడీరీతి-కట్టడిగావించికఠినుడైమాకు- పుట్టినసుతులనుబాగిగొనివాడు - యికయేమితెరవుమాకెరుగింపుమనిన - సకలలోకేశుండు సంప్రీతిబల్కె- వసుదేవ రేపల్లెవాడలో వేడ్క- లోసగయశోదకునుకయుంచి యోగ- మాయయునుదెచ్చిన్నిమానిని బోలె- విధియుతులైశివ్రవెరవాప్పనన్ను- నటుడించియానలినాక్షివేషేగ - యిటుదెచ్చియుంచునీయిష్టార్థముగును - అనియానతిచ్చినట్లనేజేసి- మనుపటివలెనుండెముదితయుబాసు- వనజాక్షుమాయచేవారికిలైన- వనమునదేకి యుకమమతరెట్టించి- దేవకియునువసు దేవునుండగను - కాపరివారుసవేలోకని చ్చిచూచి- తీవ్రంబుతోజనిదివిజారిగాంచి- దేవకికిశ్శిశువయినదటంచు- కంసుతోనెరిగింపకళవళపడుచు-హింసాకరుండటకేతెంచెనంతా॥ ❋

కంసుడువచ్చుట-దరువు-యదుకులకాంభోజి-త్రిపుట.

వెడలేకంసుడువడిగా ॥ దడదడమని పుడమియదరగను । గడసడక కదనపడిగా॥ వెడ॥ ౧॥ బంగరుజరిగోలువసైమంగుళజారిడనితో॥ వెడ॥ ౨॥ నడిగా వెంబడిగాకను।పుడమీసులునడువగగా॥ వెడ॥ ౪॥ లేపాక్షిపురీశునిపైకోపముచు దిదోపగనస్తెంబ్రగతా॥ వెడ॥౪॥

వ॥ ఇట్లేతెంచినకంసుతోనిట్లనిరి. కంసునికవచనము.

దరువు - కేదారిగౌళరాగము - ఏకతాళము.

యెవ్వతవే। కావలిదాన। వెవ్వతవే॥ యెవ్వతవోయివ్వీటను నివ్వెరపడ నరవ్వలు గలు॥ యెవ్వ॥ ౧॥ ఇవ్వాళ వెరగయ్యెడు గదా। చయ్యన తెంచియ్యవేయిటు॥ ఎ॥ ౨॥ పుట్టినయా పట్టిని చే।పట్టుక యిటు పట్టియ్యవే॥ యెవ్వ॥ ౩॥ లేపాక్షిపురి పాపట। నా పగనిటు చూపెదనిక॥ యెవ్వ॥ ౪॥

వ॥ అని కంసుండు గర్జించి పలికి సింహాసనాసీనుండై యుండ వందిజనంబులిట్లని పొగడిరి॥

వందిజనులవచనము.

సీ॥ ఘోరశౌర్యోదారశూరవీరపరాకు ధారుణీపాలవర్ధనపరాకు। వహనీయసామ్రాజ్యమానవనీయపరాకు బహుళరాజ్యోన్నతబహుపరాకు। ఘనసీరదశ్యామశోభవిభ్రమపరాకు దితిజాధిపాదిందితపరాకు। భూషణాంబరవేషభూరిభూషపరాకు భాహావిరాజితబహుపరాకు। కటకకేయూరమణిగణమకుటితహార। దరవిరాజితరిపుగణోత్తమసరోష। భరితయుతకంసరాజేంద్ర బహుపరాకు॥ వ॥ అని వందిజనులు కైవారంబులు జేయుచుండ కంసునిదూతిక దేవకికడకుం జని యిట్లనియె.

దూతికవచనము.

క॥ అమ్మా నీబిడ్డను తే। తెమ్మని మీయన్న మమ్ము దిట్టుచు నున్నాడమ్మా యింకెటు వేగమె। యిమ్మా గువను యియ్యవమ్మా యిందునిభాస్యా॥

దేవకీదేవివచనము.

సీ॥ అమ్మలారా మీరలన్న తోచెప్పరెయాడబిడ్డ యెపుట్టినదియటంచు। మగవాడు పుట్టినవగకు కారణమౌను నా పుణ్యమువదప్పెనమ్మ నేడు। చిన్నికోడలు తనచిత్తంబురంజిల్ల పెంచి వేటూలసులాలించమనరు। దాను మహోన్నతిదనరు చునుండగ మావంటివారిని యిమతమీర। బ్రోచి నుధాత్రిపైగీర్తిపొందనమ్మ పగలు సాధింపయిది యేమిఫలమటమ్మ। మగువలను బాధపెట్టుట తగునటమ్మ। చలము వలదనిదయ పుట్టుబలుకరమ్మా॥

దూతికకంసునితో చెప్పుట,

క॥ దేవర నాను సవా కటటా। దేవకి నీసు పింపుమని యెతిన్న గమదిలో। భావించు మాడు బిడ్డది। బ్రోవగ తగు వయ్యా చలము బోవిడుమయ్యా॥ ❊

కంసునివచనము-ద్విపద- నాటరాగము.

వినవె యోకొమ్మ యావృత్తాంతమెల్ల। మనదేవకిని నాడు మమతమీరగను। వసుదేవునకు పెండ్లి వనరుగా జేసి। పొసగగ వస్త్రాదిభూషణాంబులు। కరితురగాందోళికములనేకములు। కరమర్థినిచ్చి పంపగ కొని వేటల। దేవకియును వసుదేవుడానంద। భావంబు చేతసంభావమెచ్చగను। రథమెసుగ డల్పెచు దాగ నావదికి। వ్య

థజెందనాకాశవాణియిట్లనియె। యోరి మీ దెరుగవు యుల్లాసిపడుచు। తేరుగడపెరవు యీ దేవకీదేవి। యె నిమిటో సుతుడు నిన్ను బరిగూల్చునని। మనమున బెదరియా మానినిశిరము। తెగ వ్రేయజనవసుదేవుడడ్డగడి। మగువను విడుమ్రతఈ మగుపగన్న ట్టి। సుతులనందరిని దెంచుముతెత్తునని। నతిప్రీతి విడిచితి వతివన వ్వెళ్ళ॥

వ॥ వో భామా యీరీతిగా పూర్వవృత్తాంతము వుండగా గదా మనదేవకిగనినబిడ్డలనందరిని బట్టి చంపినది అట్లా నేయిప్పుడు పుట్టినవుండే బిడ్డ ఆడదే గాని మొగవాడే గాని యావలపట్టి యియ్యవే భామా॥ వ॥ అనిన దూతిక దేవకికడకుం జనియిట్లనియె.

దూతికవచనము.

క॥ వినుమా దేవకియింకను। మనయన్న ను లేదు కోపమానసుడైయా। వని తనుద్రుంపక పోని। ననుదున్నాడమ్మ యియ్యవమ్మ గాక్షి॥

దేవకీదేవివచనము.

క॥ కట్టా యెడ్డు కబిడ్డలు। నెట్టన వధించి కీర్తి నెగడెనుగద తా। పట్టిన పగదీరనుయీ। పట్టినియీజాలనంబుజపంకజనేత్రి॥ వ॥ వోయమ్మా యావేళకు పుట్టిన బిడ్డలనందరిని యిచ్చినాను యీమడ్డు పట్టిని యీజాలనమ్మా ముమ్మాటికి యీజాలనమ్మా॥

దూతికకంసునితో చెప్పుట.

క॥ వో పుణ్యాత్ముడ దేవకి। ఈ పాపనియియ్యనను చు। యేడ్చుచు నెంతో వాపోవు చున్నదకటా। ఈ పాపం బేలనీకు నేటికిచంపక॥

కంసునివచనము.

క॥ ఎవ్వతె వె యికమీదను। యివ్వెరవు నిరడ్డ మాటలింకాడినని। క్రొవ్వున చెదదెరదియ్యవె। యివ్వెరవున మాటలాడ నేటికి చెలియా॥

దూతిక దేవకితో చెప్పుట.

వ॥ వో తల్లి యెంత చెప్పినా వినడు బహుకోపం చేస్తూ వున్నాడు యియ్యవమ్మా॥

కంసునితో దేవకి చెప్పుట- దరువు- సావేరి, ఆది.

ఓరన్నా నీకిది కోడలురా॥ మన్నించగ యోగమునన్నగన్నయా। చిన్నబాలుల వలె నెన్నగ తగదో॥ ర॥ ౧॥ పున్నమచంద్రుని బోలు మోమునీ కన్నులపండువుగా నుజూడరో॥ ర॥ ౨॥ మచ్చరించగా వచ్చునేరీతి। ముచ్చటజూచిన ముద్దువచ్చునో॥ ర॥ నాపుణ్యము నను లేపాక్షిశుండీపాపను దయ వోపగానుయిచ్చెనో॥

శా॥ అన్నా మున్ను వసేయు మన్న సుతుల్ఖాద్బిం వెసందోయవ। ద్ధన్నా వెన్నన బుట్టినాను గదరోరన్నా ప్రభారోషము। యెన్నంగాఘ మాటన్నవరరాజ్యశ్రీమదాంధుండ। వైనన్నిచ నీచతజూడ నీకు గదన్నా వీరరాజోత్తమా॥

కంసునివచనము, కందార్థము- రేగుప్తిరాగము.

వినవమ్మా దేవకీ యిటు। వనితెనయి జాలనను చుపగ చెడ వెంతో । మా నా [illegible] చ్చిట్టి దాసట। దవరిగ నిడ వాడ [illegible]। ధమ్మ మేమింమా॥ దబ్బరలాడ। తగునట వమ్మా॥ [illegible] మాటలనుడవ । [illegible] యటుఘనతె పిడువక ధర్మమేము మ్మా॥ధర్మమేము మ్మా॥ దేవకీదేవివచనము.

అన్నా [illegible] । [illegible] మాటబొంకమాడ మొదవగనా। విన్న [illegible] । [illegible] యుబట్టివనుయియ్యా। గామాట లేదు పూరకె క్రోధ। మెన్న గారాను॥ [illegible] నిత్తు [illegible]। మన్న మాటులు కానికన్యక [illegible] గామాట లేదు॥ కంసునివచనము.

మాటికి మాటికి [illegible]। మాటలుబల్కెదవు దీననుమతగలుగునా । నాటిదియ చ్చినమాటలు। నేటికిలేదని [illegible]। నేబోవిడునా॥ లేపాక్షి॥ [illegible] కైన వేడువా॥ బోటనికజంపెదను [illegible] । మున్మాటికెనీ ఈమాటనిజమ్మిది॥ నేబోవిడవా॥

దేవకీదేవివచనము - దరువు - రేగుప్తిరాగము - ఆదితాళము.

అన్నయ్యా వినరా। నామనవిన్నో। రన్నయ్యా వినరా। అన్నయ్యా వినర ఈ [illegible] ధిక శోకములోన విన్నవ్రోయకను యీచిన్ని బాలను బ్రోవె॥ అ॥ పుట్టినసుతుల నందరిని। గొట్టి [illegible] బ్బట్టితి వకట ఈ కొట్టిడి తనయుని । పట్టియు వ్యాయముగ ట్టుకొంటివయ్యో॥ అ॥ ౨॥ [illegible] గవాడు కాడు। ఈ బాలను। తెగజూడ నేడు। తగవుగా [illegible] బ్బర [illegible] టలు। గగన మా డెరా కర్మమిట్లుండగ॥ అ॥ ౩॥ రూపరేఖలను। [illegible] దోసకీలను । లేపాక్షీశుని యాన । ఈ పాపని నేను। పాపాత్మ [illegible] ట్టి మంచ [illegible]॥ ౪॥

కంసునివచనము॥ వినవె దేవకి యిప్పుడు । తునియలుతునియలుగ జేసి ద్రుంచె [illegible] అవమానమేటికి వ్యావె। [illegible] బడిన [illegible] విడువక॥

దేవకీదేవి కంసునిసంవాదము- దరువు- కాంభోది- ఆది.

వద్దు [illegible] కో రా । వోరోరి కంసా వద్దు॥ వద్దు [illegible] కౄ [illegible] । వద్దు నేయగాను నీకు పాటిగాదురా॥

క॥ వద్దు [illegible] ట్టి ద్రుంతుగానిరా। వద్దానుపలుమారు పట్టి వద్దు లేదనే॥ దే॥ [illegible] బ్బట్టి చిన్నిబాలులందరి [illegible] । బాలనై నవిడు వసికె [illegible] గారెరా॥

క॥ విడువనే ట్టి [illegible] । ఝడియ నెవ్వారికైన నా [illegible]।

దే॥ [illegible] లేపాక్షి [illegible] ట్టి । వలను నేయు మేరగా

మచెల్లెలాగదరా॥ కంసునివచనం- మోదుకులకాంభోజిరాగము.

క॥ చెల్లెలియాష్టమగర్భము। వల్లనుకడు మాఱినీకు వచ్చునటంచున్। చెల్లె ముగబలుకులుగుండెలు। ఝల్లనగా బల్కెదీ జంపకవిడువన్॥

దేవకీదేవివచనం- దరువు - అటతాళము.

చంపవద్దన్నా - యీబాలుని చంపవద్దన్నా - చంపవద్దన్నయీ చంపక గంధిని- ద్రుంపగ ధర్మమేమి తెంపరివైతివి॥ చం॥౧॥ చేకట్ల లధరుకుచ్చిళ్లను- మి క్కిలిగులుకు- చాకళ్ల బంగారు కుచ్చుల్ల వమైసొగసు- నిక్కగలచక్కనిగుంమ ని॥ చం॥౨॥ నొక్కొక్క పలుకు- పల్కిన తేనె- చక్కెరలొలుకు- అక్కరచేదీ నినొక్క తెయెడబాసి- నొక్కనిమిషమైనను౦డజాలనయ్యో॥ చం॥౩॥ పాపినిగా న- కారణ్యముదోపబుట్టినా- నా పాపాలనెల్లను నీపాలు జేసితి- యీపాపనినో పలే పాక్షీశునియాన॥ చం॥౪॥ కంసునివచనము.

క॥ విడువిడు నేటికి నీవీ। విడియాసలు మాను దీనవధియింపకపో। విడుతు నెయిప్పుడు నాదగు। నడదము యిటుజూడు వీడు మభిమానంబున్॥

దేవకీకంసులవాదం- దరువు- నాదనామక్రియరాగం - ఆదితాళం.

దే॥ పుత్రశోకముల బొరలజాలనయ్యో- పుత్రీదానంబియ్యరా కంసా॥ పుత్రీదానంబియ్యరా॥

కం॥ పుత్రిదానంబెటువలెనిత్తును - శత్రులగని సైరింతురా తమ- శత్రుల గనిసైరింతురా॥

దే॥ శత్రులెవ్వరు నీచెల్లెలనాపై- శత్రుత్వము తగదన్న నాపై - శత్రు త్వముతగదన్నా॥

క॥ తగనీమాటలాడ నేటికి - యీమగువని మ్ము వేగమున - యీమగువని మ్ము వేగమున॥

దే॥ మగువను చంపిన మగవారిలోకము నగుబాటగునోరన్నా - కడున గుబాటగునోరన్నా॥

క॥ నగుబాటైతే మానె నగాని- పగదీర్పక పోనినునా- పగదీర్చక పోనిను॥

దే॥ పగసేయగ లేపాక్షిపురిహరి - పాపమానవలదన్నా హరి- పాప మానవలదన్నా॥ కంసునివచనము.

గీ॥ చాలు యీ వెఱ్ఱిమాటలు చాలుచాలు । బాలభాషలు మాటికి బలుకవ లదు। వేయువిధముల జెప్పిన విడువనింక। చిదురుచిదురులుగా జేసి చించివైతు॥

దేవకీదేవివచనము- ద్విపద- ముఖారిరాగము.

హరిహరీయిక నెవ్వరిడ్డను వ్యొదరు- పరిపరివిధముల ప్రార్థించినా నా- కరు

ణలేశములేకకఠినుడవై - బరిమార్తునని వలపట్టి యున్నాడు - యేమిసేయుదు నికనెక్కడబోదు - భూమిలోన నావంటి పాపాత్ములును - కటకటా యెందైనగలరే మాకగను - కుటిలాత్ము జేరింత గోడ నేనుండు - పుట్టిన సుతులను పుదీటింటనాడు - కట్టై పరిను బంపగా బూడవనుచు - నవిల సూతిలి భించినాడు నానోసల - యిలనిట్టి యన్యాయమైనట్టి గలదె హా దైవమా యింతేయారడి జేసి - యాదుఃఖవార్ధిలో యిటు నేమునుగనె - పాపాత్ము కిటు పగపట్టి నా చిన్న - పాపను తెగవేయు భావించినాడు - నిక్కెవ్వరున్ను దేవకి పజులాదిగను - అక్కటా వీనాజ్ఞ పలుకుచున్నారు - యీరీతి వధియింప నెవ్వరుగల్గు - నీనియు శిక్షించ నెవ్వడుగల్గు - నిను చూడల దెంపనిల యూరు దైవము - ఈ రీతుబరియార్ప నెవ్వరుగల్గు - నో దేవదేవేశ యోజగదీశ - చోదసుజాంతశవో భక్తవరద - నీవైన ఈరీతు నీజింపరాద - నాశ్రిత కేశవుండనయ్యో యోయిక - కనిపెంచునైన నకావరమ్మ - వనితను వధియింపకల్లరమ్మా - తల్లిపిల్లలబాపతగదనరమ్మా - చెల్లెలు శోకింపఛేదనరమ్మ - ఘనులైనవారు ఈకటినాత్మునను - ఘనము గాదని బుద్ధిగా జెప్పరమ్మా - యేలరా పాపాత్మ యేలరా ద్రోహి - యేలరా ఈ బాలనేరుంచెదవు - నీగర్వ మెల్లను నీటిలోగలయు - నీకండలును గృధ్రనికరంబుదినును - నీతలప్రయ్యలై నేలపై గూల - నీకను నెల్లను నీరయిపోను - పాపాత్ము ముందుగా బట్టినను జపి - ఈ పాపనావల నేమైన జేయు - లేపాక్షి హరిదయ లేదాయె గాన - నా పుణ్యమిట్లుండె నగుబాటులయ్యె॥

వ॥ అని కంసుడు రోషాయత్తచిత్తుండై బాలను కేలంబట్టి ఈడ్వగా దేవకి అడ్డపడి విడువకయుండినం జూచి యిట్లనియె.

కంసుని వచనము - దరువు - యమునాకల్యాణి - ఏకతాళము.

విడువిడువె పోపోవై విడువిడువె పోపో.

విడువిడువై తడిసిననా - యడితముతో బడవై చెద॥ విడు॥ ౧॥ మాటకీ ఈ బూటకపు మాటలు యింకేటికిపో॥ విడు॥ ౨॥ పట్టితే ఇంకెట్లను - పట్టెం తెగగొట్టక విడ॥ విడు॥ పగగొని లేపాక్షీశుని యుగటము జూడగవలె॥ విడు॥ ౪॥

దేవకీదేవి వచనము - దరువు - శోకవరాళి - అటతాళము.

యింత అన్యాయమా యెవ్వరైనగాని - యిటుడికరా లేరట రేవోయాం హూ - అంతరంగము వనడలుచున్నది శిఖ వెంతసైప్రదు నేఅన్నయ్యా॥ యిం॥ ఆడుకొనే వారందరి వేడుకకరా డెనింకేమందు నేఅన్నయ్యా॥ యిం॥ ఆశిడ్డను తెగజూడగాను మొగ - పాడిగాదని చెప్ప రేవోలలనా॥ యిం॥ ౨॥ వేయువిధముల నువివేడెనను నిర్దయబూని నాడుగదె వోలల॥ యిం॥ ౩॥ న్యా॥ పుణ్యవిట్లాయెనయ్యో యెవ్వరైన చేపట్టి బ్రోవరన్నా ఓయమ్మా॥ యిం॥ ౪॥ లేపాక్షిహరిదయదోపదా

యెయీపాపయింకెట్లుదక్కనే వోశంభూ॥ యిం॥ ౫॥ వ॥ అనిన విని కంసుండాగ్రహంబున యాసమీప తటాలతో నిట్లనియె. దరువు - సావేరి - ఏకతాళము.

పట్టుపట్టు పట్టుపట్టూ - పట్టుపట్టు పట్టుయా పట్టిపోనియ్యక॥ ప॥ మాటలాడగా నబద్ధమాటుమున్నది॥ పట్టు॥ ౧॥ తండ్రులూ తల్లుగాదని ద్రుంతు వేగమే॥ ప॥ ౨॥ లేపాక్షిదడ్డమై యీ - పాపను పోనియ్యను॥ ప॥ ౩॥

వ॥ అని బలవంతంబుగా దేవకీదేవి చేతులు పరివారంబు చేబట్టించి యీ చిన్న పటిని యీవలదీసిన దేవకి యత్యంతభీతయై యిట్లనియె.

దేవకీదేవి వచనము - దరువు - పున్నాగవరాళి - అటతాళము.

యెట్లు నేయింకెట్లనే - అయ్యో యింకెట్లనే - యెట్లనే తు యెవ్వరడ్డమయ్యేరు - యీ పట్లను నా చిన్నిపటిని బట్టి॥ యె॥ తాళిమి సేయుగ జెప్పరమ్మామీ - కాళ్ళకు మ్రొక్కే నుకాంతలారా॥ యిం॥ ౧॥ నేడు జూడమాగవాడు గాడు యీయాడుబిడ్డను తెగజూడ డడనియుంటి॥ యె॥ ౨॥ కోమ్మలారా నా సొమ్ములన్నియు కొన్ని - నమ్మలారా నాకీకొమ్మ దక్కించరే॥ ౩॥ వో పుణ్యవతులార నా విట్లాయె - లేపాక్షీశుని దయదోపదాయె॥ యె॥ ౪॥

వ॥ అని యిట్లు దేవకి పలవించుచుండ కంసుడా చిన్నిపాపను అంబరవీధి కెగరవేసి తెగవేయం జూచిన యా బాల అంతర్ధానంబై నభోవీధియందు కిన్నరకింపురుషాదులు సేవింపుచుండగా దివ్యాంబరాభరణ భూషితయై అష్టభుజయునై కంసునుద్దేశించి యుపహసింపుచు నిట్లనియె.

ద్విపద - నాటరాగము.

అహహా హా కంస యీ యంబరవీధి విహరింతు నిటుజూడు వీరుడవనుచు - చిన్నిపాపలను ద్రుంచి విరతిగాను యీ చిన్నిచిన్ని టు జూడనగునే నీకు - పాపాత్మ యెన్నాళ్ళు బ్రతికెదవనుచు - యీ పాపకర్మంబు లేల జేసెదవు - నినుబట్టి వధియింపనీరజాక్షుండు - జనియించి యొకచోట చెలగుచున్నాడు - యికకొన్ని దినముల కేలెంచి నిన్ను - వకనిమిషంబులో వధియింపగలడు - కలుషాత్మ యేలనీ గర్వంబు విడువ - తెలియక భ్రాంతుడైతివి యికనైన - చలము బోవిడిచి నీ చెల్లెలెనింక - నలజడి పెట్టకు నమ్ము నా మాట - మదినుంచి లేపాక్షి మాధవు గొల్చి - బ్రతికెదవు రుదువు నేర్పు చిక్కొనుము॥ వ॥ అనిన కంసుండు భయభ్రాంతుండై దిక్కులు చూచుచు మదిని జడియుట్లనియె. కంసుని వచనం - దరువు - సురటిరాగం - ఆదితాళము.

ఇదియేమొ హాహా - నాకు జూడ - మదిదోచదాయె - విధవిధములుగయీ వినువీధిబలెపా - యీ విధము జూడ నా విధి యెట్టులున్నదో॥ యి॥ వినువీధిని ఆడమగ నా నుడుట్టి నాడు - నిన జంపుదు నిచా టేనిరీతి యేమోయీ నిలబుటి నిక్కపు

మహిమ బూన్పుమి॥౧॥ చలమునబట్టిపుట్టిన- బాలలు నెల్లగొట్టి - కలుషాత్ముడై నాను గావిజూచనే- ఫలము లేదాయె నుపలుకులింకేటికి॥ యి॥౨॥ యెంచిచూడ గలేపాక్షీశుసువంచనతోను - యింతుకక్రోధము బెంచినున్న తాద్రుంచెదనని యోచించినావు నేడు॥యి॥౩॥ వ॥ అనికంసుండు దేవకింగాంచియిట్లనియె.

కంసునివచనము॥ సీ॥ వినవమ్మ దేవకివ్యర్థ పడవలదమ్మ తనయులజంపినా ననుచు మదిని। తః పూర్వకృతకర్మతవిలితీటంపగా తప్పించుకొనువారుధరణిగల రె।సిపుశీలప్రబుద్ధి సేర్పరిదానవ్రసకలంబు దెలిసినసత్యవతివి। నిన్ను నీవిధమున నేడు ష్ట బుద్ధినై పెక్కు బాధలగాసిపెట్టినాను। గావనాతప్పుసైరించి కరుణ యుంచి మనసు తనుభేదభాగ్యంబుజొనపనీక। బావయునునీపు నాదరభావమునను। వా ప్పగాజనిగృహమునకుండరమ్మా॥

దేవకిదేవివచనం.

గీ॥ యెంత జెప్పినదినకె నాకింతవ్యధలు। దెచ్చితివిగాసనీకేమిదీనఫలము గల్గెరానటిద్రోహంబుగట్టుకొంటి।జయ్యో నేనింక నిన్నననేమందునన్నా॥

వ॥ నాపురాకృతంబిట్లుండగా నిన్ననవలసినప్రయోజనం బేమియున్నది యికనయినా విహితకర్మంబులాచరించుచుండవన్నా॥

కంసునివచనము॥ వ॥ మంచిది చింతింపక గృహంబునకుంజనవమ్మా॥

క॥ వోమంత్రులారవినుడీ। తామరసాక్షుండు నన్ను దండింపుటకై। ఈ మహిని బుట్టినాడట।మేమిక నేనేర్పుచేత మెలగగవలయుక్॥ వ॥ అనిమంత్రులు దుర్మంత్రములాలోచించి యిట్లనిరి;

మంత్రులవచనము.

క॥ దేవర ఇందుకు యోచన। గావింపగ నేల రాత్రిగలశిశువులక్। బోవ నడచుటకును మన। సేవకులను పవలయు శీఘ్రిముతోడక్॥

కంసునివచనము॥ వ॥ ఆహా ఇందుకు యోచనసరె శకటముదీసుకొని పాతనాది రాక్షసులకు ఈప్రకారం చేయుమని ఆజ్ఞాపించండో ఇ మంత్రులారా అనికంసుండాజ్ఞాపించిభయభ్రాంతుండై యుండె తదనంతరంబ॥

యశోదవేషము-ద్విపద- సౌరాష్ట్రి రాగము,

అట క్షేత్ర-ద్రేపల్లెయందుయశోద-పటిగతవిభ్రాంతిపిభాళివేడుకను। తాగ నియున్నటితరళాక్షియైన- యోగమాయనుభ క్తియోగియైయున్న- వసుదేవు డుమాయనివంచనతోనుబిసకు హానయనుని ప్రీతితనప్రక్కను నచినోడనరీతియొ నరలేశంబు- మనమున దెలియకమాయచే బాసు- గనినసందడిగనికడు మోహము లర - గనుతనవార్ధిగ్గరజారజేరి - నీలాభ్రిసంకాశు నిఖిలశనీశు పావనవేషుడై ప్రబనొప్పువాని- వంరూపరేఖలవగగులుట-వాని - కనుగొనరెయంతకళలొప్పు వాడునమనుతనదేహములసటచాసె - ననుచుసంతసమున నజ్జాక్షి యప్పుడు

బెనగొను చెలులతో ప్రేమనిట్లనియె॥

యశోదవచనము-దరువు- శంకరాభరణము- ఆదితాళము.

యెంతసేపునా మ్మనిగి లేనందు నేడు। వో। కాంతాజాల మొగినాడు గలిగినాడు॥ కొడుకలిదెప్పించిబాడ్జుగొయారంబు। ఈ। బుడుతనికినేడుగాని బో యురంబు॥యెం॥౧॥గట్టిగా బిగిలించిన దుముగట్టరంబు। ఈ। పట్టినిన్నుపదునైన శయ్యపైనుచరంబు॥ యెం॥ ౨॥ ఓసఖియా లేపాక్షి పురివాసునికృష్ణను- జూడ।ఈనాడిగల్గినగాసిదాసినంబు॥యెం॥౩॥

దరువు-ఖమాచి రాగము-అటతాళము.

బాలునిజూడరే। భామలారా॥ బా॥ బాలునిజూచి రేబాలలారా ఈ- శ్రీలలనాకుచలోలుడనగనొప్పు॥ బా॥ మగులారా కడసోగసుమీరగా। నెగ డివచిరునగుమొగముగలుట-నున్న॥ బా॥ ౨॥ అకయమగపివతుణడౌ। లేపా క్షివాసునివలెవీక్షింపనలరిన॥బా॥౩॥

వ॥ అనిన చెలులు బాలునెత్తుకొని జలకంబులార్చి పాలుబోసి వుగ్గుబెట్టనుద్యోగించి వంజూచి యశోదయిట్లనియె.

యశోదవచనము-దరువు- యదుకులకాంబోజి-ఆది.

బాలునితొట్ల మంచిజోలపాటరే। శ్రీ। లోలుడైజగముల బ్రోజనుని నట్టి॥ పల్లవాధరులారి శోభిల్లగాన జలకమార్చి। పుష్పమలర పాలుబోసి వుగ్గు బెట్టరే॥ బా॥ ౧॥ కలికిరూపుచేయన్న ఈకంటియ్యాసుందరమొంద। పాలుప్ప మీకబోసుగాటుకబెట్టరే। బా॥ ౨॥ అకు మెకుభ్లతుణలక్షితమలరిన। లేపాక్షీశునిదలచిభూతిరక్షబెట్టరే॥బా॥౩॥

వ॥ అనిన చెలులు బాలునకు యశోద ఆజ్ఞప్రకారంబునం జేయు చుండ నం దలోగలమందయానలు సందడిగొనివచ్చి వనాకతో నాకరిట్లనియె.

గోపికలవచనము.

గీ॥ మనము చేసినపుణ్యమే మనగవచ్చు। వనజముఖులార వేడుక లొందర గాను।మనయశోదచిన్నినయనిగనెనట। వింటిరేమిరువెలదులారా॥

దరువు-రేగుప్తి రాగం- అటతాళము.

చూచివత్తామేమందు। వేగమబోయి। చూచివత్తామేమందు॥ చూచివ త్తామేమెటుందరవతులార। యశోదచిన్ని బాలునియానందమొంద॥ చూ॥ శృంగార ములను చెలంగు మనుం దేటి- రంగుమీరిన మోహనాంగుడటనేవేగ॥ చూ॥ ౧॥ బాలికామణులార మేఘుర్మ- లీలదోడుమనుందేవిబాలుని చూ॥౨॥ లేపాక్షి వ రివ యదోవదనుమన్న।గోపంచగనియుందెపావని వేగమే॥చూ॥౩॥

వ॥ అనియొకరికొకరుబుద్ధికొల్పికొని యశోదమందిరంబున కేతెంచి యిట్లనిరి.

క॥ చెలియావిన వేముద్దులు । గులికెడునీచిన్నిసుతుని గూరిమితోడన్ । తిలకించిచూడవేడుక । లలరన మాచేతికియ్యవమ్మపూగాక్షి॥

యశోదవచనము.

గీ॥ భామలారగవిని రేబాలుడు బలుపోరు । బెట్టినాడు గదరె ప్రియముతో జవ్వరులారచేసిన్పు పైనతొట్లలో।నునిచిలాలిపాడియూపరమ్మా॥

గోపికలవచనము॥ అట్లనేతొట్లలోనుంచి యూచుచున్నాము యియ్యవమ్మా- అనిబాలునెత్తుకొని ముద్దాడితొట్లలోనునచి లాలిపాడిన విధం బెట్లనిన.

చిచ్చోయన్నా-చిన్నిపాపన్నా-లాలోయన్నలాలిపాపన్నా

మెచ్చగజగములమేటివై విలసిల్లు ముచ్చటలలరిన ముద్దులన్నా యన్నా. లాలోయన్నా॥ ఘల్లుఘల్లుమనికాళ్ల గజ్జెలుమ్రోయ - నల్లనమలర శోభిల్లునను గన్నయ్యా॥చిచ్చో॥ ౧॥ ముద్దులగు మోము రంజిల్లగ - నిటాలమాతిలకముదిద్దెనునాయన్నా॥ లాలో॥ ౨॥ లేపాక్షిపురమునలీలతో విలసిల్లు । శ్రీపూర్ణకళల చేచెన్నొందునాయన్నా॥లాలో॥౩॥

వ॥ అని గోపికలు పాడిన కృష్ణుఁడధికంబుగా బోరుపెట్టిన యశోదవే- గోపికలిట్లనిరి- ఓయశోదమ్మా మేమెన్ని విధాల లాలించినా పోరుమానడు లాలిపాడనీకొమారునిసమాధానించవమ్మా.

యశోదవచనము-దరువు-శంకరాభరణం-ఆది.

చిచ్చోళ్ళళ్ళళ్ళ- చిన్నిముద్దుపాపల్లా- లాలోళ్ళళ్ళ లాలిముద్దుపాపల్లా బూచివాడువాకిటను కాచియున్నాడమ్మ జల్లాపాచోర మెట్టినివచ్చినా చిన్నిముద్దులకృష్ణా॥ చి॥ ౧॥ ఓరోరిసారవయ్యా చిన్నబాలిబట్టుచున్నాడట - పూరకుండరవోరి పోరుబెట్టవలదురోరి॥ చి॥ ౨॥ కరమర్థి ముత్యాల బంతికట్టి చిలుకచేనాసగేను। నరయులేపాక్షీశుకరణమెరసిన ముద్దులకృష్ణా॥చి॥౩॥

వ॥ అనియశోద యూరార్చిన కృష్ణుండు పోరుమానినిద్రజెంది మరల లేసిపోరుపెట్టుచుండెనివ్విధంబున॥

క॥ శ్రీకరకరుణాకరుడౌ । లోకేశుడు బాలరీతిలోకులు నెంచన్ । తాగపటస్థితితోడను । ప్రాకటలక్షణములలరప్రబలుచునుండెన్॥

ద్వి ప ద.

ఇటువంటికథలచేనింపొందుకృష్ణ - నాటకంబందను నలరగాపూర్వ- భాగంబునందలి ప్రథమవిలాస- మెంతయు శృంగారములతనికృతియు - గోపగో పశిరోమణులవార్థిసుధాంశుడ - రమణుడవు వేంకటరమణార్యసుతుడ - కరుణవెం

కటరాయకవియనువాడ - విరచించినాడ ఈకృష్ణనాటకము - ప్రథమభాగం బందుపరిటివినొందు- ప్రథమవిలాసంబు పరిపూర్తిగాను- నాడినపాడిననర వాసినను- వేడుకజూచినవినినవారలును - పుత్రాభివృద్ధి జెంపొందిసంపదల- ధాత్రిశుభోన్నతిదనరుచుండెదరు॥

శ్రీ ర స్తు.

లేపాక్షికృష్ణనాటకము-ద్వితీయవిలాసము.

వ॥ ఇవ్విధంబున యశోదచే కృష్ణుండు లాలితుండగుచుండ తదనంతరంబున పూతనంతననిజదేహంబుదాచి గొల్లవేషంబున రేపల్లెకువచ్చుటయును యశోదగృహంబుజొచ్చుటయు తానుదెచ్చినపాలు యాబాలుని కివ్వదలంచినయశోదవడంబడకబంచుటయును కథాక్రమంబెట్లనిన,

గొల్లవేషకథ- ద్విపద - కేదారిగౌళరాగము.

శ్రీకరంబలరగాచిన్నికృష్ణుండు- దాగపటస్థితిదనరుచతొట్లి - లోపల నిద్రమేలుకొనిలేచియేడ్వ - పాపాత్ముడగుకంసుపనుపునదిరుగు - పూతనయంతఁబోవిధిజనుచు- నాతరళాక్షునియూతొంరవంబు । వినిసంతసిల్లుచువినువీధి దాసి- తనరూపముదాచిదనరుచునున్న । సుందరియైగొల్ల సుదతిచందమున। నందమౌజలతారు అంచుచేమించు - పీరచుంగులుజారచెలువంబుమీర । హారములకుపగిరులలరినటింప- జిలుకుచెంగులుమీదథళథళమనుచు- కలగులుకకవ్వలకాంతులుమెరయ- శిరముపైభాండంబుచెన్నుదీపింప। కిరకంకణక్వణ క్వణనముచెలగ- గజ్జెలునందెలఘల్లుఘల్లనగ- ముజ్జగంబులవారు మోహించిచూడ-చందంబుగాచల్లచల్లోయటంచు। మందయానంబునమగువయేతెంచె॥

గొల్లభామవచనము.

దరువు-నాదనామక్రియరాగము- ఆది.

చల్లోయమ్మా-చల్లగొనరమ్మా - చల్లచల్ల రేపల్లెవాడలో - నుల్లసిల్లుజనులెల్లగొనరే॥ పెరుగోయమ్మా పెరుగొనరమ్మా- పెరుగుపెరుగు ఘుమ్మనుచకోరవరరుచి నరయమెరయ సరిదొరగొనుడదె॥ పా॥ పాలోయమ్మా పాలుగొనరమ్మ పాలుపాలు సకలశ్రీలుగులుకపసి - పాలలతును సత్కీలిగో

నరె! పాలో॥౨॥ వెన్నోయంమా-వెన్నగోవరంమా - వెన్నవెన్న జేబ్ వన్నె
లుగూర్చి వెన్నగ లేపాక్షీశువకరుదా- వెన్నో॥౩॥

చెలియ- వ॥ యేమెవో భామా పాలు పెరుగు వెన్నలని బహువిధా
లుగా చెప్పుతున్నావు వునీవేమే దేశము నొకక్కడనుంచి వచ్చినావు చెప్పవే.

గొల్ల భామ-వ॥ ఆహా చెప్పేను వినవంమా.

క॥ పురహరుకరుణను మధురా । పురి నాయకుడైన కంసు పోషణచేకా।
పురమా పురిలో తుందుము। పురడింపగరాని గొల్ల పొలతి నెచెలియా॥

చెలియ-వ॥ యేమె గొల్లవారమని చెప్పుతున్నావు యెట్లా గొల్లవా
రో మీనడవడి యేతీరుగా వుంటున్నదో చెప్పవే.

గొల్ల భామవచనము-దరువు- రేగు ప్తి-అది.

గొల్లవారమమ్మా మేముచరమ - గొల్లవారమమ్మా మేము- చల్లలమ్మకొ
నిజగను తెల్లరికు చున్నయట్టి॥ గొ॥ గొఱ్ఱెలమేకలతో గూడ - గూడితిరుగుచు
న్నయట్టి-గొ॥౧॥ కొండలకోనలవనము - గూడితిరుగుచున్న యట్టి॥ గొ॥ ౨॥
ప్రీతితో లేపాక్షిహరికి-జాతర జేయుచుమంటే-గొ॥౩॥

చెలియ-వ॥ యేమె గొల్లభామా చల్లలమ్ముకొని తిరుగుచున్నావు గ
దా యే దేశంబులు అమ్మి తెవో చెప్పవే.

గొల్లభామవచనము-దరువు- అటతాళము.

గొల్ల దేశములయందును నేచల్ల - లమ్మి వచ్చుచుందును- మూల్లోకముల
నయా గొల్లలకు నసిమైన చల్లలేవని జనుల్లగొనుచు నుండ॥ ఎ॥ మాలవ నేపాళ
ములయాళ బంగాళ చోళవర కేరళ - గౌళ కర్నాటక కాశి విదర్భక మరాళ దేశము
ల రాజులు మెచ్చగ-దే॥౧॥ అతిశయముగ విప్రసతులను హితమతులగు రాజ
సంసతులును- సతతము వైశ్య సంతతులును శూద్ర వధూతతి చల్లాను సన్నుతులు
సేయుచుండగదే॥౨॥ లేపాక్షీశుని ముద్దురాణియు వేటకతో పార్వతియు గిర్వా
ణ కాంతలు చల్లను చిలికి మణి భూషణంబు యాపుణ్యసతులిచ్చినట్టి నెరియుంచి॥

చెలి- వ॥ యేమె గౌరి దేవి మొదలైనవారు చల్ల గొని మణిభూషణంబు
లు యిచ్చినారని చెప్పితివి గదా యేమేమి యిచ్చినారో చెప్పవే.

గొల్ల-క॥ అంగనరంభసజీవుడు । సంగతమా పాలు పెరుగు చవిగొని
చెన్న-డో। రంగల రమణుకు లెవ్వడి । మంగళసూత్రంబు గౌరి మమతతో నొసగెన్॥

చెలి-వ॥ ఓహో తాళు తాళువో గొల్లభామా మంగళసూత్రంబు
గౌరిదేవి యిచ్చినదని చెప్పుతూవున్నావు ఆహాబహుబాగాయెను అయితే భూ
ర్యాస్తుండు మంగళసూత్రము లేనట్టులయెగదా.

గొల్ల- వ॥ అవునమ్మా ఆమాటకు జమేనమ్మా.

చెలి-వ॥ ఓహో ఇప్పుడు బాగాతెలుసును త్రైదువకు వుండేదే పసుపు కుంకుమ
మంగళసూత్రం ఈమూడేగదా ఈమాటలో యావదిపోయినా వక లేదుగదా.

గొల్ల-వ॥ అమ్మా మాకులాచారపద్ధతి మంగళసూత్రం కట్టరాదమ్మా.

చెలి-వ॥ యేలకట్టరాదో చెప్పవే.

గొల్ల -సీ॥ అలనాడు భరతేశు జటిమోసగతి జేసి ఫలమిడిన గరికి పంటనం
టు। నీగుకధనరాశి నిపుణులై కూర్చియు యున్నంతమా వారి మదమణంప । రా
ముడు పితృకార్య మేమరక నుపదునాలు గేండ్లడవిలో జాలినొంది । దష్టరాక్షసు
లనుదునుమాడి సుజనుల యిష్టార్థములు గూర్చియుంపుతోను । నటన యోధ్యకు నే
తెంచిన యమతోడ। కొన్ని నేపములు గల్పించియున్నధనము । బొట్టు మొదలుగ
గొన నెటువొలతినాటి। నుండి మంగళసూత్రంబు లొప్పవిదె.

చెలి-వ॥ ఓహో అయితే మీరే నా భరతునకు ఘుంటకట్టించినవారు,

గొల్ల-వ॥ అవునమ్మా॥

చెలి-వ॥ ఆహా యేమిచేసి భరతునకు ఘుంటకట్టిస్తిరి.

గొల్ల-వ॥ ఆహా చెప్పేను వినవంమా-పూర్వమందు భరతుండు రాజ్యంబు చేయు
చుండగ మొదలు మావియని నగరివారు చెప్పిన సంవత్సరం మేము జొన్న రాగవ
రి మొదలైన ఫలం బెట్టి ఆఫలమంతా తీసుకొని ముదళ్ళలో అయిన గడ్డిచొప్ప మొ
దలైనవి నగరివారికి ఇచ్చేదట కొనలు మావి అని నగరువారు చెప్పిన సంవత్సరం గ
డ్డలు మొదలైన ఫలం బెట్టికొనలో ఆయన ఆకు మొదలైనవి నగరివారికి ఇచ్చేదమ్మా,

చెలి-వ॥ అయితే యీప్రకారము చేసినా భరతునకు ఘుంటకట్టిస్తిరి.

గొల్ల-వ॥ అవునంమా.

చెలి-వ॥ అవతల రాముడు వచ్చి యేమిచేసెనో చెప్పవే,

గొల్ల-వ॥ శ్రీరాముడు దండకారణ్యంబున పదునాలు గేండ్లు పితృవాక్య పరి
పాలన జేసి దుష్టుల సంహరించి శిష్టుల సంరక్షణ జేసి యయోధ్యకేతెంచి మావా
రితెరంగెల్ల విని కొన్ని నేపాలు గల్పించి వారి పద్దనుండే దంతా వెళ్ళతీసెనమ్మా-

చెలి-వ॥ మంచి జనోమ్ము సమ్మంధముల నెట్లా తీసెనో చెప్పవే.

గొల్లభామవచనము.

క॥ నారాముడు హాలికులకు। కూరిమి నొకొక్క కనికొక్క గుమ్మడి విత్తుల్।
వారక నొసగియు నందర। గారవమున బాచి వినయ గాంభీర్యము తోన్॥

గీ॥ హాలికవరులార భజము భతిశయముగ। కొనియుడు మీరందరును కడు కోర్కె-
లూర। ఫలము జెవ కుండ బెనచి యాఫలము లందు। నొక్క టొక్కటి నగరికి నొస

గవలయూ-వ॥ అనియీప్రకారము శ్రీరామచంద్రుండుచెప్పిన మావారు ధనమదాంధులై యిట్లనిరి.

గీ॥ కాయగా నాకకాడె నేరికొనరే యు। దిట్టముగ ముందుగృహమున బుట్టినట్టి। కాయతూకంబు మాయింటగలిగియున్న। విత్తమునుగూర్చి వేడుకనిత్తుమనిరి.

వ॥ ఇట్లు మావారు ధనమదాంధులై రామునితో గుమ్మడికాయబు చెడిపోతేకాని మెత్తుబంగారమియ్యలేమని అవిత్తరాలుతీసుకొనిపోయి వేసిరి అవి కొన్ని మొలకలేక కొన్ని మొలిచినన్ని చెట్లుపరివర్ధమానము గాకనే కొన్ని చెట్లు అయ్యిన్ని కాయలేకనే యిట్లు అన్ని విధాలుగా చెడిపోయి నగరికి యిచ్చేటందుకు లేకపోయెను.

చెలి-వ॥ అటులరాముడు మీవారిని ప్రాపుకెవిడిచెనా,

గొల్ల-గీ॥ పసిడిగుమ్మడికాయపెత్తుయొసగువార। మనుచునాడినమాటచేసనకి లవిత్త। మిడినజాలకతూకంబుమొలగకున్న। ఇంతులైరపుడు బాళ్లుగొల్ల నిష్ఫురపుడు॥

వ॥ ఇవ్విధంబున మావారు రామునితో నాడిన మేరకు గుమ్మడికాయ తూకంబు ఇండ్లలోనున్న యావిత్తమిడినను తూకము చాలకుండవున్నందు చేత అప్పుడు మా అత్తరువ బొట్టుతీసి ఉంచగానె తూకము సరిపోయెనిట్టు రాముడు మా మంగళసూత్రాలు మొదలుకొని యావిత్తమును గ్రహించెను నంతనుండి మంగళసూత్రములు లేకుండావున్నారమమ్మా.

చెలి-వ॥ అయితే మీరు కాపులేగాని గొల్లవారుగదా గొల్లవాండ్లనే పేరు మీకెట్లావచ్చెనో చెప్పవే.

గొల్ల-వ॥ నాటనుండి మావారు మేమిటా జీవనం లేక బహుకష్టపడుతూవుండిరి,

గీ॥ గొంతకాలంబు మీదశ్రీకాంతు దయను। మాకుజీవనమును సేయుమహినియొ అ। గొర్రెలలరెననే గుర్తుగొనుచుమమ్మ। నందరును ఆ గొల్లవారందురమ్మ।

వ॥ ఓభామా నాటనుంచి శ్రీహరిదయచే నగలిగిన యీయావుగొర్రెల పాలమ్ముకొని జీవనము చేస్తున్నాము అందువలన గొల్లవారందురే చెలియా॥

చెలి-వ॥ అయితే మీపాలు పెరుగు గారి దేవిడిసుకొని మంగళసూత్రమయిచ్చెనని చెప్పితివి మీవలన అందరుచికరమెటు అయినదో చెప్పవే॥

గొల్లభామవచనము.

శ్లో॥ శొంఠిలవణసలమిశ్ర మేలాహింగుసమన్వితమ్।
జంబీరరససంయుక్తం తక్రం వాతిరుచిప్రదమ్॥

టీక॥ శొంఠి-శొంఠిపొడిచేతను-లవణ- ఉప్పుచేతను- సమ్మిశ్రం- కూడబడనదియన్ను- యేలకపొడిచేతను - హింగు - యింగువచేతను- సమన్వితం - కూడబడినదియ్యు- జంబీరరససంయుక్త- నిమ్మపండ రసముతో కూడినదియ్యు అయిన - తక్రం యీచల్ల- అతిరుచిప్రదం- అతిరుచికరమైనటువంటిదమ్మా -

చెలి-వ-అహా మీచల్లవర్తమానము తెలిసెను మీపాలు యెట్టాటిదో చెప్పవే

గొల్లభామవచనము,

శ్లో॥ దృష్టిదోషాదినిర్ఘాతం బాలగ్రహనివారణమ్।
రోదనావర్జనం క్షీరం బాలానాం సుఖదాయకమ్-

టీక॥ దృష్టిదోషాదినిర్ఘాతం-దృష్టిదోషాః- దృష్టిదోషాదులను- నిర్ఘాతం- పోగొట్టునదియు- బాలగ్రహనివారకం బాలగ్రహ- బాలగ్రహాదులను- నివారకం-వారించెడునదియు- రోదనావర్జనం రోదనా పోరులను- ఆవర్జనం- వర్జింపజేసేటటువంటి-క్షీరం- యీపాలు బాలానాం- బాలులకు-సుఖదాయకం- సుఖప్రదమైనటువంటిదమ్మా॥

చెలి-వ-ఓభామా నీపాలు బాలునకు పోస్తే పోరుమాని నేనమ్మా-

గొల్ల-వ॥ ఆహా సందేహము యేమి-

చెలి-వ॥ ఓయశోదమ్మా వక గొల్లకాంత వచ్చియున్నది దాని పాలు బాలులకు పోస్తే పోరుమానునని చెప్పుతూవున్నదమ్మా.

యశోద॥వ॥ అయితే దాన్ని యిక్కడికే పిలుచుకొని రావమ్మా॥

చెలియ-వ॥ ఓగొల్లభామా యశోదమ్మ పిలుస్తున్నది రావే॥

యశోద-క॥ కలికనీపాలు సుమా। బాలులందరు ... తోడ- తెలియగనరుదగు నీవ్యదు। పలుకులచే మెచ్చు ... సద్ధతిజెల్లు మా॥

గొల్లభామవచనము.

దరువు-ఆనంద భైరవి రాగము-అట తాళము.

కొనవమ్మా ఓ యశోదమ్మా-నీకిసరియు కదియుంచిదమ్మా॥

యీపాలు త్రావించిచూడు- నీపాపడు పోరుబెట్టడు॥కొ॥ ౧॥ గురుకుచములపై మెరయు- కంటెసరములిచ్చు వెదినీసరయు కొ॥ ౨॥ పచ్చెలపైనకాని కొకటి గాని హెచ్చుగనివ్వను కొకటి॥కొ॥ ౩॥ పితికింపవమ్మ గొల్లవమ్మ- లేపాక్షీశుడుది యొప్పునమ్మా-కొ॥ ౪॥

యశోదవచనము.

గీ॥ బాలవినవమ్మ మాఇంటపాలు పెరుగు। లనుదినము ... చేత గొనగునే ల। నిండువేడుకకైరత్ననికరములను। నొసరుహారంబులిచ్చెద గొనుముజనవే-

వ- అనిన విని పూతన బాపోయి నతనితప్పేసేయని చింతింపుచు మరలనేరు కలవేషంబున దేవరాజొప్పిన ... వీధిని ... దివ్య ... తనపా

జతనంబున నెరుక చెప్పి మాటాడెనదియెట్లనిన-

ఎరుకలవేషము- ద్విపద- సౌరాష్ట్రరాగము- ఆదితాళము-

అంతట నిలువక యధికమాక్రోధ- చింతతో పూతన చిన్నబోవుటను- చూచి రులుకకను నొంపు పెంపులను- దోపగా నొక్క కొంతమారంబు చనియెరుకై పెను ప్పగా తాను గల్పించియున్న గరళసంయుతమగు నాగళ్ళిపచాలు- నాయశోదా బుత్రునకునివ్వదలచి- పోయిన పనిదప్పి పోయె నేమనుచు మనమున చింతించి మరి ఒక్క తెరగు- తనమదిదోచిన తడవొక మాయ - చెలువొందనెరుకలాడి యాకృతి నరరూపము దాల్చి యాశ్చర్యమొప్ప- వరరత్నభూషణావళులు చెలంగ- కర మున బెత్తంబుగ దెబ్బట్టి తాను - మెరయు గా బడాకనిమీద ప్రేమలు - సరయము ద్దాకుచున్నంతకంత రవసుపురవీధులను నిల్చి పోడిమిమీర- యెరుక యెరుకోయని యే తెన్నైనంత- ఎరుకలసాని వచనము-

దరువు- ఆభేరి రాగము- అటతాళము-

ఎరుకడగరేవో యమ్మా నెల్ల- మొరగులు వివరింతునమ్మా- యెరుక డగరెవో సరసిజముఖులార- యెరుక జెప్ప నా సరిదొరలకు దెవ్వారు- యె॥ అక్కరచెమ ద్దగులుక్కలను- చక్కనినా నోటి పక్కు- పెక్కు ఛవభములు ఇక్కలి గులుక్క నొక్కటిగా నెటుక్కలు గావంపమ్మా॥ యె॥ చ॥ చోళ కేరళ నేపాళ- మళయాల గౌళ బంగాళ మాళవ మగధపురాల దేశముల మేలుగ జనుల కే వెలజెప్పి తియ్యా యె- చ॥ లేపాక్షి శుభమది నెంచి- కొల్లాపురంబును భజియించి- నీ పూర్వకృతమైన యా పుణ్యఫలమును॥ దోపగ వివరింతునో భాగ్యవతులార- యె॥ రు॥ క॥

చెలియ॥ వ॥ అవ్వోలవ్వాలవ్వా భాగ్యశాలి సరసత్వనికి నీవు యెవ్వరో సవిస్తారముగా జెప్పవె- యెరుకలసాని వచనము-

దరువు- నాదనామక్రియా రాగము- అటతాళం-

యెరుకవానినమ్మ యెరుగరేవమ్మా- యెరుకగల్గినవారి కెరుకకొదువ మమ్మా॥ సింగారముల వాడు సింగడే నిభుయంగనా నాపేరు సింగియనినెగడు॥ ఏ॥ చ॥ కొంకణ తెంకణ కోనాలో మేము- బెంకిణేసుకను గుడిసె వేసినాము ఏ॥ చ॥ పడతిమిము లేపాక్షి పతిబ్రోచుచున్నమ్మా ఈ యిడుపు తనికి నుమంత బువ్వెట్టరమ్మా॥ ఏ॥

చెలియ- వ॥ వినవమ్మా భామా యెరుకవారు మనిచెప్పుతున్నవు గదా మీ యెరుకవారికులము యెట్టివారలైనో జెప్పవే॥

యెరుకలసాని వచనము- ద్విపద- సౌరాష్ట్ర రాగము- ఆది తాళము-

అలివేణి వినవమ్మా ఆదికాలమున- జలధిలో వటపత్ర శాయియైయున్న- జలజగర్భుని నాభి జలజంబునందు- జలజసంభవుడు జనియించె గొంత- కాలంబునొక్క

నేగడుపుడునుండి - శ్రీలోలునకృప జెందదలచి - నొక్కటి చెలగించినాయన రెండు- సృష్టించి మాయనశింపగా జేసి- నటునాల్గువిడరాడి వైచి బోదడిచి- చటులమౌనారింటి చెంత జేరకను - అలరు సేయున దుంచి యొంటె బోవకను- కలయు సెని మిది ద్రుంచి కడకతో మిన్నెగిరి తొలగించి పదటను త్పళ్ళు గాజేసి విలసిల్లు హృదయబ్జ పీఠియందలరు - కనదష్టదళపద్మ కర్ణికాగ్రమున కనకపీఠంబుపై కోపి చేగలుక్క- పసిడి పాదుకలపై ప్రభ నొప్పు పాద - విసరుహంబులదీప్తి కెరసి మంజీర - ముల కాంతులలర గామదమొప్పుచున్న - మొలనూలు గంటలు మొలనశోభిల్ల, వక్షంబునందు శ్రీవత్సలాంఛనము - వీక్షింప వేమారు క్కొలయు చుండ - వరచంద్ర హారము ల్పవరముత్యాల - సరములు నవరత్న కమ్మిచేనొవ్వ - పదకముల్ కౌస్తుభాభరణము త్సెరయు - నదుముగా భుజకీర్తులలో సి శోభిల్లక ముల శంఖ చక్ర గదాయుధములు- మెరయ కేయూరముల్ మిన్నందిపెలుగ - నచ్చిమాపచ్చ లనవరువంజేలు - మచ్చటగానొప్ప మోము రంజిల్ల - నుదుటకస్తూరి బొట్టు నును శోభిల్ల- పదికోటసూర్యుల భంగి వెలుంగి - ఘనకిరీటద్యుతుల్ గనుచుండ పరగసోళాత్కృతి బరగ నిల్వగను - హరిమూర్తి గనరడు హర్షంబుతోను - స్థిరభక్తి సర్వోపచారముల్ జేసి- పరిపరివిధముల ప్రార్థించి గొల్చి- హరియాన తిచ్చిన యాజ్ఞగావించి - నొగుక చేను చెడియజమానసమున - నముదుగా జని యించిన అఖిలభూతములు- తెరగెల్ల ఖండంబుల తెల్లంబుగాను- యెరుకగల్గినవారమాటకుమమ్ము- యెరుకలవారనియందురే చెలియా॥

చెలియ॥ వ॥ యేమేమెరుకలసాని నీకు సమస్తములు తెలుసునని చెప్పుతావు వుచ్చావు గదా యేమేమి తెలుసునో చెప్పవే॥

యెరుకలసాని॥ వ॥ స్తంభన- మోహన- వశీకరణ- ఆకర్షణ - ఉచ్చాటన విద్వేషణ వ్యోమగమన. పరకాయప్రవేశాది విద్యలెరుంగ గుదు నేనమ్మా- పరమంత్ర పరయంత్ర- పరతంత్ర- భేదంబులెరుంగుదునే యమ్మా- అశ్వలక్షణ గజలక్షణ రత్నలక్షణ- స్త్రీలక్షణ పురుషలక్షణ సాముద్రికలక్షణంబు లెరుంగుదు నేనమ్మా॥

చెలి॥ వ॥ ఓ యెరుకలసాని మా యశోదమ్మకు మారునికి సాముద్రికము జెప్పవె॥

యెరు॥ వ॥ ఆహా చెప్పెను.

